నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 27, సెప్టెంబర్ 2024 పేజీలు - 8


# ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి



**నల్గొండ జిల్లా బ్యూరో**

భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేసిన చాకలి ఐలమ్మ వీరనారి అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర కొనియాడారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జమీందారులను, రజకారులను ఎదిరించి బాంచన్ కాళ్ళు మొక్కుతా అనే పరిస్థితి నుండి బంధూకుని చేతబట్టి అందరికీ ధైర్యాన్ని, స్ఫూర్తిని నింపిన వీరవనిత అని అన్నారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజనీర్లదే కీలక పాత్ర

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

కొత్తగా నియామకమైన ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని తమ కెరీర్లను నిర్మించుకోవాలని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గురువారం హైటెక్స్ ప్రాంగణంలోని న్యాక్ (నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్స్ట్రక్షన్)లో టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన 156 మంది ఆర్ అండ్ బీ శాఖ ఇంజనీర్లకు శాఖ పరమైన అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న 5 రోజుల ఒరియెంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించిన మంత్రి నూతన ఇంజనీర్లకు మార్గనిర్దేశనం చేశారు. గత పదేండ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులు పడ్డట్టే.. ఆర్ అండ్ బీ శాఖ సైతం నియామకాలు జరగక, ఇంజనీర్లు లేక పనులను పర్యవేక్షించే పరిస్థితిలేక దైన్యంగా కాలం వెల్లదీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పది మండలాలకు ఒక్క ఇంజనీర్ అందుబాటులోలేని దుర్భర పరిస్థితులను ఆర్ అండ్ బీ శాఖ చూసిందని ఆయన అన్నారు. అందుకే టీజీపీఎస్సీ ద్వారా నియామకమైన 1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లలో ఆర్ అండ్ బీ శాఖకు కేటాయించబడిన 156 మంది ఫీల్డ్ లోకి పంపించేందుకే ఒరియెంటేషన్ తరగతులను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో.. ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకం. కొందరు పాలకులు, అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్ధం యావత్ ఇంజనీర్లందరికి మాయని మచ్చగా మారింది. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యనో, నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ వంటి ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలి కానీ కాళేశ్వరం మిగతా 2లో

# ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలోమ్




తుర్కపల్లి, మేజర్న్యూస్ : ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేసి,యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలోమ్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రములోని తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్, ఆర్డీవో అమరేందర్తో కలిసి ధరణి పెండింగ్ దరఖాస్తులు, అర్జీల పరిష్కారం, సవరణ పై మండల తాసిల్దార్ దేశ్యా నాయక్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ధరణి పెండింగ్ దరఖాస్తులను రోజు వారి లక్ష్యం ఏర్పరచుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతుల దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్వీకరించిన దరఖాస్తులను ఆ వారంలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయమై కారణాలు అర్జీదారునికి వెంటనే తెలపాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలో 153 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిలో 70 డేటా కలెక్షన్ 20 పిఓపి లో ఉన్నాయని వాటిపై రైతులకు నోటీసు అందజేసి సెక్షన్ 34 ద్వారా పెండింగ్ లో ఉన్న అప్లికేషన్ని పరిష్కరించాలని సూచించారు. భూమి రిజిస్ట్రేషన్ చేసిన రైతుల పేరే భూమి చూపించడంతో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న భూ యజమాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మండలంలో పరిష్కరించని దరఖాస్తులను జిల్లా అధికారులకు పంపినట్లయితే అక్కడ పరిష్కరించుటకు వీలవుతుందన్నారు. జిల్లాలో రైతుల మిగతా 2లో

# సైబర్ క్రైమ్ బాధితులు ఎక్కువగా ఉన్నత విద్యా వంతులే

## - టి.లక్ష్మి నారాయణ, డిప్యూటీ ఎస్పీ




**నల్గొండ జిల్లా బ్యూరో**

సంచలన వార్తలకి ప్రాధాన్యం ఇవ్వకుండా సమాజానికి అవసరమయ్యే వార్తలకు సముచిత స్థానం కల్పిస్తే సమాజంలో మార్పుకు మనం నాంది కావచ్చు. ప్రతీ రోజు నిరంతరం మనం ఏదో ఒక విషయం నేర్చుకుంటూనే ఉన్నాం. మరీ ముఖ్యంగా జర్నలిజంలో నిరంతరం మనల్ని మనం నవీకరించుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు పాలనాధికారి పూర్ణ చంద్ర అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్లో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తాలాప్ - వర్క్ షాప్లో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు పాలనాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాదికారి మాట్లాడుతూ నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మనల్ని మనం నవీకరించుకుంటూ సమాజంలో 4వ స్తంభం గా మీడియా తన పాత్రను సమర్ధవంతంగా నిర్వహిస్తే సమాజంలో మంచి మార్పును మనం చూడవచ్చు.ప్రజాభిప్రాయ ప్రకారం నిజ నిర్ధారణ చేసుకొని వార్తలు రాస్తే బాగుంటుంది. పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్లను నిర్వహిస్తోందని, ఇందుకు పిఐబి బృందాన్ని అభినందిస్తున్నాను. పోషణ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఫోటో ఎగ్జిబిషన్ మన దైనందిన జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, మనం తినాల్సిన వాటి గురించి వివరంగా తెలియజేసేలా ఉందని, ఈ ఎగ్జిబిషన్ని సాధ్యమైనంత వరకు అందరూ ఒకసారి తిలకించి అవగాహన పెంచుకోవాలని కోరారు. ఇంతకు ముందు నేరాలలో బాధితులు, నేరస్థులు ఉండేవారు. కానీ ఇప్పుడు సైబర్ క్రైమ్లో నేరస్థులు ఎక్కడో ఉండి మనకు చేయాల్సిన నష్టం చేస్తూనే ఉంటారు. రాష్ట్రంలో ప్రతీ రోజూ సుమారు రూ.5-6 కోట్ల మధ్య సైబర్ మోసాల వల్ల నష్టపోతున్నారని టి.లక్ష్మి నారాయణ, సైబర్ క్రైమ్ డిప్యూటీ ఎస్పీ అన్నారు. సైబర్ క్రైమ్ బాధితులు ఎక్కువగా ఉన్నత విద్యా వంతులే, 90 శాతంకి పైగా వారే ఉన్నారు. ప్రతీ జిల్లాలో సైబర్ క్రైమ్కి సంబంధించి సైబర్ సెక్యూరిటీ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. సైబర్ క్రైమ్ జరిగిన గోల్డెన్ అవర్లో ఫిర్యాదు చేస్తే మనం సత్వర న్యాయం జరిగేలా చూడవచ్చు,కాలయాపన చేస్తే చాలా వరకు మనం బాధితులకు న్యాయం చేయలేము. ఈ సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాత్రికేయుల మిత్రులదే. పోర్టల్ / 1930 ద్వారా సైబర్ మోసాన్ని తెలియజేయవచ్చు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియా కు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య పాత్ర పోషిస్తోందని పిఐబి డిప్యూటీ డైరెక్టర్ డా.మానస్ కృష్ణకాంత్ తన స్వాగతోపన్యాసంలో తెలిపారు. జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, కచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని, మారుతున్న ధోరణులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు మార్చుకోవాలని ఈ వర్క్ షాప్కి వక్తగా హాజరైన దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. వృత్తి ధర్మం పాటించి వార్తలు అందించండి, జర్నలిజానికి పూర్వ వైభవం మిగతా 2లో

# మృతుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన యాకరి నర్సమ్మ, బచ్చిగల్ల బాబులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కుటుంబ సభ్యులు దశదినకర్మ నిర్వహించగా శ్రీ మాతృ సేవాసమితి ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్, సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి,జంగయ్య,అనిల్,టంగుటూరి గణేష్,శివ,కాశి విశ్వనాథ్, అశోక్, శ్రీనివాస్,అరిగి లింగం,శ్రీరామ్ భాస్కర్,యాకరి రమేష్, సురేందర్, వెంకటేష్, భాస్కర్, శ్రీరాములు, ఎల్లేష్, వెంకటేష్, రాజు, విజయ్, నరేష్ పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ కుటుంబానికి 50వేల ఆర్థిక సాయం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ ముద్దగోని బస్వయ్య భార్య మణేమ్మ ఇటీవల మరణించారు. గురువారం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని రేషన్ డీలర్లు సమకూర్చిన 50వేల రూపాయల నగదును దశదినకర్మకు హాజరై మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్,జిల్లా కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి,జిల్లా సహాయకార్యదర్శి గోస్కొండ సంజీవరావు,భువనగిరి మండల రేషన్ డీలర్ అధ్యక్షులు గంగాదేవి మహేష్,బీబీనగర్ రేషన్ డీలర్లు బత్తిని అరుణరమేష్, ఉమారాణి, వసంత, బాలమణి, అరురాధ, లక్ష్మీబాలునాయక్, చందునాయక్, ఉషాకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజనీర్లదే కీలక పాత్ర

*(మొదటిపేజీ తరువాయి)*

కట్టిన ఇంజనీర్లను కాదని మీ అందరిని కోరుకుంటున్నా. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూసాం.. దయచేసి అలాంటి ఇంజనీర్లను కనీసం కలలోకి కూడా రానివ్వకండని నేను సలహా ఇస్తున్నా. విశ్వేశ్వరయ్య వంటి ఇంజనీర్లు రూపొందించిన ప్రణాళికలు ఇవ్వాల్టికి కూడా మనల్ని రక్షిస్తున్నాయి. ఒకరోజు విశ్వేశ్వరయ్య గారు పని నిమిత్తం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ట్రైయిన్ లో వెళ్తుంటారు.. ట్రైయిన్ కొద్దిదూరం ప్రయాణించిన తర్వాత విశ్వేశ్వరయ్య గారు చైన్ లాగి ట్రైయిన్ ను ఆపేస్తాడు.. ట్రైయిన్ లో ఉన్న బ్రిటీషర్లంతా విశ్వేశ్వరయ్య ఎందుకు ట్రైయిన్ ఆపారో అర్థంకాక చూస్తుంటారు.. ఇంతలో ట్రైయిన్ సిబ్బంది వచ్చి.. విశ్వేశ్వరయ్యను పట్టుకొని చైన్ ఎందుకు లాగారని ప్రశ్నిస్తారు.. అందుకు విశ్వేశ్వరయ్య కొద్ది దూరంలో నాకు రైలు పట్టాలు విరిగినట్లు అనుమానంగా ఉంది. ట్రైయిన్ నడుస్తున్నప్పుడు శబ్ధం మారిందని వివరిస్తారు. ట్రైయిన్ సిబ్బంది కొంత దూరం పట్టాలను పరిశీలించి నిజంగానే పట్టాలు విరిగినట్టు గుర్తిస్తారు.. విశ్వేశ్వరయ్యను అభినందిస్తారు. మీరంతా విశ్వేశ్వరయ్యలా అత్యంత శ్రద్ధతో భక్తితో విధులు నిర్వహించాలని నా సూచన. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మీ కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉంది. మీరంతా మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటన సాగుతుంది. రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రాష్ట్ర ప్రగతిలో కీలకమైన సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి %===% తో పాటు, టిమ్స్ హాస్పిటల్ భవనాలు, జిల్లాల్లో పరిపాలనపరమైన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. మీరంతా కొత్తగా ఎంపికై ఉద్యోగాల్లోకి చేరుకుంటున్న ఈ సమయంలో ఒక ఇంజనీర్ గా నా సలహా ఎంటంటే... మీరు నిర్మించేంది కేవలం రోడ్డో, బ్రిడ్జినో, భవనమో కాదు.. అది లక్షల మంది అవసరాలు తీర్చే ఒక కట్టడం అన్న సంగతిని గుర్తెరగాలని కోరుకుంటున్న. అప్పుడు మాత్రమే మీరు నాణ్యమైన నిర్మాణాలను చేపడతారని నేను విశ్వసిస్తున్నాను. మీరు చేయిస్తున్న ప్రతీ పని మాదో, మీదో కాదు.. రాష్ట్ర ప్రజల సంపదను బాధ్యతగా వారి కోసం వినియోగించే ఒక యజ్ఞంగా చూడాలని నేను కోరుకుంటున్నాను. రిక్రూట్మెంట్లను వేగవంతం చేసి పోస్టింగులు ఇచ్చాము. గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసింది. గత ప్రభుత్వం 10 మండలానికో ఇంజనీర్ కూడా లేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొస్తే... మేం రిక్రూట్మెంట్లు పూర్తి చేసి ఆర్ అండ్ బీ ని పటిష్టం చేస్తున్నాం. నేను 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉంటా. మీకు కూడా ఏదైన సమస్య ఉంటే నాకు చెప్పండి వెంటనే పరిష్కరిస్తా. మీరు, మేం అంతా ఒక కుటుంబంలా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిద్దాం. రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో ఉన్నాం.. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మిస్తాం.

# రుణ మాఫీ కోసం రైతుల ధర్నా



చండూరు, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలో కొండాపురం గ్రామలో కొమ్ము గణేష్ ఆధ్వర్యంలో రైతుల రోడ్డు మీద బైటాయించి, ధర్నా చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 2 లక్షల రుణ మాఫీ హామీని పూర్తి స్థాయిలో అములు చేయలేదు అని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఇప్పుడు రుణ మాఫీ చేయని ప్రభుత్వం గద్ద దిగలి అని రైతులు వ్యాఖ్యానించారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఇరిగి రామలింగయ్య, గుణగంటి లింగయ్య, ఇర్గి ఎల్లయ్య, నరసింహ ఒర్సు ఇదయ, అంజమ్మ, ఎల్లమ్మ, సిలివేరే జయమ్మ, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికంగా పరిష్కరించాలి

*(మొదటిపేజీ తరువాయి)*

నుండి 8000 దరఖాస్తులు వచ్చాయని వాటిలో నాలుగువేల దరఖాస్తులను పరిష్కరించామన్నారు. జిల్లాలోని మీసేవ నిర్వహించే నిర్వాకులచే త్వరలో సమావేశం నిర్వహించి ధరణిపై విధివిధానాలను, కార్యచరణల పై తెలియపరుస్తామన్నారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి కుల ధ్రువీకరణ పత్రాలను, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను, రికార్డులను పరిశీలించమన్నారు. మండలంలో కొన్ని గ్రామాలలో విస్తీర్ణమి మించి ల్యాండ్ ఉన్నదని వాటిపై రైతులకు నోటీసులను అంద జేసి రికార్డు పరంగా సరి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు.రైతు సమస్యల పరిష్కారానికి ధరణి ఎంతో ఉపయోగపడుతుందని మండలంలోని రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ బాధితులు ఎక్కువగా ఉన్నత విద్యా వంతులే

*(మొదటిపేజీ తరువాయి)*

అందించాల్సిన భాధ్యత మనందరిపైనే ఉందన్నారు. డిజిటల్ యుగంలో మనం కేవలం వార్తలే కాకుండా మనం వాడే మొబైల్ ఫోన్లు తరచూ అప్డేట్ చేస్తూ ఉండాలని, ఈ సైబర్ యుగంలో మనం డేటాను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని గురించి మరో వక్త సి డాక్ సైంటిస్ట్ జగదీష్ బాబు తెలియజేశారు. పోషణ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గురించి నల్లగొండ జిల్లా ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వర రావు వివరించారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్, పత్రికా సమాచార కార్యాలయం అందిస్తోన్న సేవల గురించి ఆయన వివరంగా తెలియజేశారు. పిఐబి పనితీరు గురించి పిఐబి అధికారులు గాయత్రి, శివచరణ్ రెడ్డి వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పిఐబి అధికారులు, సిబ్బంది, సిబిసి సిబ్బంది, డి.పి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# ఆత్మకూరు పిఆర్‌టియు మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు పట్టణ కేంద్రంలో పిఆర్‌టియు టిఎస్ మండల సర్వ సభ్య సమావేశం స్థానిక వైబిఆర్ గార్డెన్‌లో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. పిఆర్‌టియు టిఎస్ నూతన మండల అధ్యక్షులుగా మజ్జిగ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా జెట్ట రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా జి.వెంకన్న, మహిళ ఉపాధ్యక్షురాలుగా ఏ.రామాంజమ్మ, కార్యదర్శిగా జి.సైదులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, పత్రికా సంపాదక వర్గ సభ్యులు బి.ఉపేందర్రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.గోపాల్ రెడ్డి, కే మహాదేవరెడ్డి నిరంజన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పద్మారెడ్డి, ఆలేరు అధ్యక్షుడు జి మధు ఎన్నికల అధికారులు మోటకొండూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.ఉమా శేఖర్, శ్రీపతి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇవ్వాలి

## - సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్




ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో భాగంగా ప్రతి క్వింట వరి ధాన్యానికి బోనస్‌గా 500 రూపాయలు ఇస్తానన్న హామీని మాట మార్చి సన్నరకాల వరి ధాన్యానికే 500 రూపాయల బోనస్ ఇస్తానన్న ప్రకటనను వెంటనే విరమించుకొని అన్ని రకాల వరి ధాన్యానికి బోనసు 500 రూపాయలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్ చేసినారు. గురువారం ఆత్మకూరు మండల పరిధిలోని రాఘవపురం సీపీఎం గ్రామ శాఖ మొదటి మహాసభ కురేళ్ళ యదయ్యా అధ్యక్షతన జరగా ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా వేముల భిక్షం పాల్గొని మాట్లాడుతూ ఆత్మకూరు మండలం మూసీ నీళ్లతో కేవలం దొడ్డోడ్లు మాత్రమే పండుతాయని, ఒక్క శాతం కూడా సన్న రకం (వరి ధాన్యము) వడ్లు ఈ ప్రాంతంలో పండవని మరి ప్రభుత్వమేమో కేవలం సన్న రకం వరి ధాన్యానికి మాత్రమే బోనస్సు ఇస్తామని చెప్పడం చాలా దారుణమని దీనితో ఆత్మకూరు ప్రాంత రైతాంగంతో పాటు మూసీ ప్రాంత రైతులంతా నష్టపోతారని వేముల భిక్షం ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకొని అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము మాదిరిగానే ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను రైతాంగాన్ని మోసం చేయడానికి హామీలు అమలు చేయకుండా ఉండడానికి ఏదో ఒక కుంటి సాకు ముందుకు తెస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతుబంధు కింద పంట సహాయం అందిస్తే ఈ ప్రభుత్వము ఎవరికి ఇవ్వాలి ఎన్ని ఎకరాల దాకా ఇవ్వాలి అనే విధివిధానాలను రూపొందిస్తామని చెప్పడం ఇంకా ఎంతకాలం పడుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అందరికీ బ్యాంకు రుణమాఫీ వర్తింపజేయాలని,పంట సహాయం అందించాలని, వరి కోత దశకు వచ్చినది కాబట్టి ధాన్యాన్ని కొనుగోలు కోసం ఇప్పటినుండే మార్కెట్లను సిద్ధం చేయాలని వేముల భిక్షం సూచించారు. ఇంకా ఈ మహాసభలో రేసు యది రెడ్డి, తుమ్మాలగూడెం నరసయ్య, కూరెళ్ల యదయ్య, ఐలయ్య, కురేళ్ల కశామ్మా, రేసు భారతమ్మ, ఎండీ నశిద్, శ్రీనివాస్, నూతన కార్యదర్శగా రేసు యాది రెడ్డిని ఎన్నుకున్నారు.

# మండలంలో అత్యధికంగా సొసైటీ రైతులకు రుణమాఫీ

## గుడిపాటి సైదులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండలంలోని అన్ని బ్యాంకుల కంటే అత్యధికంగా సొసైటీలో అప్పు తీసుకున్న రైతులకు అందరికీ రుణమాఫీ జరిగిందని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ఆరు నెలల్లో రూ.32 కోట్ల 33 లక్షల 16 వేల 326ల టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 8 లక్షలు రుణ మాఫీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాలకవర్గ సభ్యులు రైతులందరికీ అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ మేర కు రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, పెండెం యాదగిరి, చాంప్లా నాయక్, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ నిర్వాహకుడి పై కేసు నమోదు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన దోటి నరసింహ అనే వ్యక్తి అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుతున్నాడని విశ్వస నీయ సమాచారం మేరకు మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లు తన సిబ్బందితో దాడులు నిర్వహిం చారు. ఈ దాడులలో ఓసీ, ఇంపీరియల్‌బ్లూ, రాయల్‌గ్రీన్‌లకు సంబంధించిన మద్యం దొరుకగా వాటిని సెజ్ చేసి నిర్వాహకుడు పై కేసు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కేసులో విచారణలో మద్యాన్ని ఎక్కడి నుంచి తెచ్చావు అని నిర్వాకుడుని అడగగా మునుగోడు మండలం నందు ప్రసాద్ వైన్స్ నుండి తెచ్చినట్లుగా ఒప్పుకోవడం జరిగింది.దీంతో అట్టి వైన్స్ షాప్ మీద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మునుగోడు ఎంఎల్ఏ ఆదేశానుసారం సిఐ చండూరు సూచనలతో,ఇక నుండి వైన్ షాపు వాళ్ళు బెల్ట్ షాప్ లకు మద్యం అమ్మితే అట్టి వైన్ షాప్ మీద కూడా కేసు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు.

# మంచి నీటి సరఫరా సహాయకుల శిక్షణలో పాల్గొన్న ఎమ్మెల్యే



దేవరకొండ, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్ అధికారులు ఏర్పాటు చేసిన మంచి నీటి సరఫరా సహాయకుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ గ్రామాలలో మంచి నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అనంతరం అధికారులు ఎమ్మెల్యేని శాలు వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాని యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, ఎస్.ఇ.వెంకటే శ్వర్లు, డిఇ నాగేష్, ఏఇలు యువరాజు, ధనుంజయ పాల్గొన్నారు.

### ఈ నెల 27 హాలో విద్యార్థి చలో విద్యార్థి

# మహా గర్జన జయప్రదం చేయండి

## ఎస్ఎఫ్ఐ నాయకులు



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలో గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శిలు రామావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్య లు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది తొమ్మిది నెలలు అవుతున్న రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం వలన విద్యా రంగంలో అనేక సమస్యలు పేరకపోతున్నాయి తక్షణమే విద్యాశాఖ మంత్రి నియ మించాలి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు దాదా పుగా రాష్ట్రవ్యాప్తంగా 8225 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. బకాయిలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది. అదేవిధంగా అదే భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అరకర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అద్దె భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. పెరిగిన ధరల కు అనుగుణంగా కాస్మోటింగ్ చార్జీలు పెంచాలి యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియమించాలని ఈనెల 27వ తేదీన విద్యార్థి మహా గర్జన ఇందిరా పార్క్ వద్ద ఉంటుంది కావున విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణిశ్రీ, జ్యోతి, అనూష, అమృత, మంజుల, హాసిని తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతదే

## పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మీడియాతో బిఆర్ఎస్ నాయకుల గురించి మాట్లాడిన మాటలను ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 9 నెలలు అవుతున్నా కూడా మండలంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదని గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ మొదలు చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనివ్వమని చెప్పడం విడ్డూరమన్నారు. నిధులు తెచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. మీరు చేసే అభివృద్ధి పనులను చూసి కొన్ని నెలలు జరుగుతే ప్రజలు ఎవరు ఎవరిని తిరగనివ్వరో అర్థమవుతుందని తెలిపారు. మరోసారి బిఆర్ఎస్ నాయకుల మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకో మని హెచ్చరిస్తూ ఖబర్దార్ అని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ మంత్రులు పర్యటించి మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితపై చేసిన నిరాదరణ ఆరోపణ లపై బియఅరెస్ నాయకులు స్పందించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి ఏ ప్రభుత్వంలో జరిగిందో చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. మాజీ ఎమ్మెల్యే హయంలో ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు 6 కోట్ల వ్యయంతో నిర్మించిన విషయం మాజీ ఎంపిపికి కనిపిం చడం లేదా అని గుర్తు చేశారు. కొలనుపాకలో 14 కోట్ల తో బ్రిడ్జి నిర్మించామని ప్రగల్భాలు పలుతున్న మీరు ఎక్కడ నిర్మించారో ప్రజలకు చూపియలన్నారు. కొలనుపాక సోమేశ్వర ఆలయంతో పాటు పలు ఆలయాల అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత దే అని అన్నారు.బిఆర్ఎస్ హయం లో గ్రామాల్లో స్మశాన వాటిక, ప్రకృతి వనం,చెట్ల పెంపకం లాంటి ఎన్నో కార్యక్ర మాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేసింది బి అరెస్ ప్రభుత్వం అని అన్నారు. గెలిచిన 3 నెలల ఆలేరు అండర్ పాస్ నిర్మిస్త అని చెప్పిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంతవరకు పని ప్రారంభించలేదని ఎద్దేవా చేశారు.మాజీ ఎంపిపి నోటికి వచ్చింది మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి పక్షాలకు ప్రభుత్వాన్ని విమర్శిం చే హక్కు ఉందని అన్నారు. బిఅర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏనాడు కూడా కాంగ్రెస్ వారిని గ్రామాల్లో తిరగనీయ్యం అనే అహంకార మాటలు మాట్లాడలేదని అలాంటి మాటలు రాజకీయ పరిజ్ఞానం లేని వారు మాట్లాడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, నాయకులు జెల్లి నరసింహులు, మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, దయ్యాల సంపత్, జూకంటి ఉప్పలయ్య, ఎండి జమాల్, ఎండి పాయెజ్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి

మునుగోడు, మేజర్‌న్యూస్ : భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుంచి పది రోజులపాటు భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని స్థానిక మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం తో అతి చిన్న వయసులో ఉరి కంబాన్ని ముద్దాడిన వీర యోధుడు భగత్ సింగ్ అని సేవలను కొనియాడారు.భగత్ సింగ్ స్ఫూర్తి తోటి విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై డివైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. భగత్ సింగ్ ఉత్సవాల సందర్భంగా అన్ని గ్రామాల్లో, మండల కేంద్రాల్లో శ్రమదానం, రక్తదానం, సేవా కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలతోపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాని వంశీకృష్ణ, ప్రేమ్ సాగర్, మురళి, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో గ్రామ మంచి నీటి సహాయకులే కీలకం

## కార్యనిర్వాహక ఇంజనీర్ (ఇంట్రా) శాంతకుమారి

మునుగోడు, మేజర్‌న్యూస్ : తాగు నీటి సరఫరాలో గ్రామ మంచి నీటి సహాయకులే కీలకం అని కార్యనిర్వాహక ఇంజనీర్ (ఇంట్రా) శాంతకుమారి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం మందిరంలో గ్రామ మంచి నీటి సహాయకులకు మూడవ రోజు శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. గ్రామాలలో హ్యాండ్ పంప్ ఫిట్టింగ్ మరియు మరమ్మతులకు సంబంధించి ట్రైనర్ లతో సహాయాకులకు శిక్షణ ఇప్పించారు.హ్యాండ్ పంప్ ఫీటింగ్ లపై రిపేర్లకు సంబందించి అవగాహన కల్పించారు. అనంతరం వారు అర్థం చేసుకున్న అంశాలను నివృత్తి చెపించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిఈఈ ఎండీ ముజిబుద్దీన్, ఏఈఈలు బి.మనిదీప్,ఎస్.రామచంద్రయ్య, ఏం.అజయ్, గ్రామీణ నీటి సహాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ

కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కోదాడ మండలంలోని కోదాడ, బాలాజీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, అనంతగిరి మండలంలోని శాంతినగర్, గోండ్రి యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిలుకూరు మండలంలోని చిలుకూరు, నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ అభ్యర్థులకు బుక్స్ పంపిణీ చేశారు. దీనిలో క్వాలిఫై అయిన విద్యార్థులకి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 12000 రూపాయలు 4 సంవత్సరంలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇది పేద విద్యార్థులకి ఎంతో ఉపయోగం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సంధ్యారాణి, ఫణి కుమార్, శ్రీనివాస్ రావు, సుధాకర్, తెలంగాణ మోడల్ స్కూల్స్ రాష్ట్ర బాద్యులు రామకృష్ణ పాల్గొన్నారు.





## పోయినవి

నేను అనగా హీరేకార్ శివకుమార్, S/o హీరేకార్ రాజ్‌కుమార్ R/o భువనగిరి టౌన్, నాకు సంబంధించిన Pass Port No.N9831359 గలది హైద్రాబాద్ నుండి గుట్ట బస్సులో 17-09-2024న బస్సులో వెళ్తుండగా పోయినవి. ఎవరైనా సమాచారం తెలిస్తే కింద నెంబరుకు కాల్ చేయగలరు. 9030974900.

# నిజాం రజాకార్లపై రాజీ లేని పోరాటం చేసిన చాకలి ఐలమ్మ

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ



మౌలాలి, మేజర్ న్యూస్: నిజాం రజాకా ర్లపై రాజీ లేని పోరాటం చేసి, తెలంగాణ నుంచి వారిని తరమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ అని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం తెలంగాణ యువజన రజక సంఘం మల్కాజిగిరి కమిటీ ఆధ్వర్యంలో సఫిల్ గూడ మినీట్యాంక్ వద్ద జై శ్రీరాం కిరణ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమానికి ఆమె హాజరై చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మహిళా చైతన్యానికి ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీకె మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆనాటి కాలంలో ఆమె జమీందార్, జాగిర్దారి వ్యవస్థలకు వ్యతిరేకం గా పోరాడని తెలిపారు. ఆనాడే ఆమె ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నినాదమెత్తి ఆ పోరాటం లో ఉవ్వెత్తున నిర్వహించారని ఆమె చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, గీతమూర్తి, జిల్లా కో కోశాధికారి జీడి.బాల చందర్ గౌడ్, రామకృష్ణ, ఉడతా నవీన్, ఓం ప్రకాష్, రిత్విక్, గణేష్ ముదిరాజ్,కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీడి నవీన్ గౌడ్, ముబాసిరుద్దీన్, ప్రవీణ్, టీడీపీ నాయకులు వగ్గు చంద్రశేఖర్, కరణం గోపి, ఆర్ ఎస్ఎస్ సంఘం పెద్దలు జగదీష్, రాజి రెడ్డి, నర్సింగ్ రావు, బీసీ సంఘం పెద్దలు కృష్ణమూర్తి, బత్తిని నరసింహా గౌడ్, ధనుంజ య్, జగదీష్ ,గణేష్ ముదిరాజ్, మద్ది వెంకటే ష్ , జ్యోతినగర్ దోబిఘాట్ అధ్యక్షుడు పండు, మహీంద్రాహిల్స్ ధోబిఘాట్ సంఘం అధ్యక్షు డు నాగేష్, రజక సంఘం సభ్యులు రమేష్, దుర్గా ప్రసాద్, భగవాన్, నాగరాజు,అరుణ్, రవి, దత్తు, బాలరాజ్, లక్ష్మణ్, కొండన్న,గిరి, రామాంజనేయులు, డి.మహేష్, రాజేష్ , సురేష్, జగదీష్ బాబు, పెద్ద బాలరాజు, సత్యనారాయణ, సఫిల్ గూడా ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ జయంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ లో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ -1 గ్రంథపాలకురాలు శ్రీమతి చంద్రకళ , సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ -1 గ్రంథపాలకుడు జి.మధన్ మోహన్ హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ సెక్షన్ సిబ్బంది, సిటీ సెంట్రల్ లైబ్రరీ సిబ్బంది, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో పాల్గొన్న క్రిస్టియన్‌లకు పది వేల పెన్షన్ ఇవ్వాలి

## తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ చైర్మన్, పాస్టర్ జిలుకర రవికుమార్ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన క్రిస్టియన్లకు నెలకు పదివేల పెన్షన్, 200 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించాలని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పాస్టర్ జిలుకర రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సులో క్రీస్తు పరమైన పాటలు, స్తోత్రాలు, సందేశాలతో పాస్టర్లు సదస్సును హోరెత్తించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, గౌరవ అతిధులు రాష్ట్ర చైర్మన్ మేకల సారయ్యలతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన క్రిస్టియన్ జేఏసీ సభ్యులకు గత పదేళ్లుగా ఎటువంటి ప్రతిఫలాలు దక్కలేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను క్రిస్టియన్ జేఏసీ సభ్యులకు ప్రత్యేకంగా వర్తింపు చేయాలని కోరారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఖర్చు అయ్యే 12 లక్షల సైతం ప్రభుత్వం అందజేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను తాము హర్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిస్టియన్ జేఏసీ సభ్యులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 33 జిల్లాల నుంచి తరలివచ్చిన క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు తమ డిమాండ్ల తో కూడిన ఫ్లకార్డులను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ సమావేశంలో మాజీ డిజిపి కూచివూడి బాబురావు, డాక్టర్ బిషప్ భాస్కర్ మూలకాల, వి సోమయ్య ,బిషప్ వీరాజీ పాంట ఇజ్రాయిల్ ,చిలుక మల్లేశం, డాక్టర్ ఎస్తర్ రాణి ,డాక్టర్ చిలుక భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

## -100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఏఈ, కాలనీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ సీ-బ్లాకులో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటైంది. కాలనీ సంక్షేమ సంఘం వారు చేసిన వినతి మేరకు డీఈ నరేందర్‌రెడ్డి ఇటీవల 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశారు. అయితే కొత్తగా మంజూరైన ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏఈ తిరుపతిరావుతో కలిసి కాలనీ నేతలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కాలనీ నేతలు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, సంక్షేమ సమితి సభ్యులు హరిత, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు అనుబంధంగా గోశాలలు ఏర్పాటు చేయాలి

## గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, ప్రేమ్‌చంద్



హైదరాబాద్/మేజర్ న్యూస్: దేశ వ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు అనుబంధంగా గోశాలలు ఏర్పాటు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. షిర్డీ సాయిబాబా సేవా సమాజ్ నిర్వహిస్తున్న గోశాలకు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, సమర్పన్ ఆధ్వర్యంలో గురువారం గోవులకు పశుగ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా కాచిగూడలోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో మహేష్ అగర్ వాల్ మాట్లాడుతూ దేవాలయాల్లో జరుగుతున్న పూజల్లో, దేవుళ్లకు పెడుతున్న నైవేద్యాలు, భక్తులు అందజేస్తున్న లడ్డూలు, ఇతర ప్రసాదాలు పూర్తిగా కల్తీమయంగా మారుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తుండటంతో, భక్తులు ప్రసాదాలు తీసుకోవాలంటేనే జంకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన ఆవు పాలు, పెరుగు, నెయ్యి, వెన్నతో పాటు పాల పదార్థాలతో చేసే నైవేద్యాలను దేవుళ్లకు పెట్టాలంటే దేవాలయాల్లో గోశాలలు నిర్వహిస్తే సాధ్యమవుతుందని ఆయన గుర్తు చేసారు. భక్తులకు ఆలయాల నిర్వహణ పట్ల నమ్మకం కల్గి అవసరమైన నిధులను అందజేసేందుకు ముందుకు వస్తారని తెలిపారు. ప్రతి దేవాలయంలో నైవేద్యానికి ఉపయోగించే వస్తువులను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ ప్రతినిధులు ప్రేమచంద్ మునోద్, మంజుల మునోద్, విక్రమ్ బాండక్, గోశాల ప్రతినిధులు రాంకోటేశ్వర్ రావు, చౌకీరాజు, కోటిరాజు, ఆశీన్ సోని, ద్వారక తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం చాకలి ఐలమ్మ

## కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ అని భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఐలమ్మ చిత్ర పటానికి కౌన్సిలర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భౌరంపేట్ లో చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు కృషి చేయాలని సంగం నాయకులు కోరగా, తన వంతుగా విగ్రహానికి అయ్యే ఖర్చు మొత్తం తానే అందిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చాకలి సంగం నాయకులు చాకలి సత్తయ్య, చాకలి జీతయ్య, చాకలి అశోక్, చాకలి నర్సింహ, చాకలి అంజయ్య, చాకలి రాజు, సంగం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతకు భరోసా సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సీఎం సహాయనిధి పేదల ఆరోగ్య భద్రతకు భరోసా నిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. 129 సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన ఆర్. గణేష్ కు 2 లక్షల రూపాయలు, 132 జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్ కు చెందిన ఎం. వెంకటేశ్వర్లుకు 2 లక్షల రూపాయలు, 130 సుభాష్ నగర్ డివిజన్ కు చెందిన పి. సత్యనారాయణ రాజుకు 3 లక్షల రూపాయలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మంజూరైనా ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆరోగ్య చికిత్స కోసం ఎదురుచూసే నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆరోగ్య భద్రతనిచ్చే ఆపద్బాంధువు అని అన్నారు.

# వై-సన్ చాలెంజ్ విజేతలకు అవార్డుల్ ప్రదానం

**● మొదటి స్థానంలో 'డీబీఆర్ ఇన్నోవేటివ్ టెక్', రెండో స్థానంలో 'టీమ్ హెూరస్', మూడో స్థానంలో 'యంత్రం ఎలక్ట్రానిక్స్' నిలిచాయి ● ఈ జట్లకు రూ. 8 లక్షల నగదు అందజేత**



హైదరాబాద్, సెప్టెంబరు 26, 2024: పట్టణ్ జీవనాన్ని మెరుపర్చడమే లక్ష్యంగా స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్, సిలికాన్ ల్యాబ్స్ అధ్వర్యంలో వై-సన్ ఛాలెంజ్ నిర్వహించారు. ఈ చాలెంజ్లో నెగ్గిన జట్లకు అవార్డులు అందజేశారు. ఈ వై-సన్ చాలెంజ్ అవార్డుల వేడుకను గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐఐటీ-హెచ్)లో ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో విజేతలను ప్రకటించారు. అనంతరం అగ్రశ్రేణి జట్లకు రూ. 8 లక్షల విలువైన నగదు బహుమతులు అందజేశారు. ఈ పోటీలు వై-సన్ ఆర్ఎఫ్ మెష్ టెక్నాలజీతో స్మార్ట్ సిటీలు, యుటిలిటీలు, హెల్త్‌కేర్ కోసం అత్యాధునిక పరిష్కారాలకు ఆస్కారం ఇచ్చింది. ఈ పోటీలకు 266 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పది ఫైనలిస్ట్ జట్లను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన 'టీమ్ డీబీఆర్ ఇన్నోవేటివ్' సహా ఆరు ఎస్ఎంఈలు, విద్యార్థుల జట్లు నాలుగు ఎంపికయ్యాయ్. ఈ ప్రాజెక్టులో స్మార్ట్ డస్ట్‌బిన్‌లు, ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ పరికరాలు, సోలార్ ట్రాకింగ్ సిస్టమ్‌లు, రియల్-టైమ్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్, వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్ బాట్‌లు, స్మార్ట్ వ్యవసాయం కోసం వినూత్న మట్టి పర్యవేక్షణ సాంకేతికతలు ఉన్నాయి. వై-సన్ ఛాలెంజ్‌లో మూడు జట్లు విజయం సాధించాయి. ఈ జట్లకు రూ. 8 లక్షల నగదు అందజేశారు. ఈ చాలెంజ్లో 'డీబీఆర్ ఇన్నోవేటివ్ టెక్' మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఇది తయారు చేసిన 'ఫార్మర్ వాయిస్' ఈ స్థానం దక్కింది. రైతులకు వాయిస్ ఆధారిత పరస్పర చర్యతో వ్యవసాయ ఎల్ఓటీ సొల్యూషన్‌తో అగ్రస్థానాన్ని పొందింది. నిట్టే మీనాక్షి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజ్‌కు చెందిన 'టీమ్ హోరస్' రెండో స్థానంలో నిలిచింది. సోలార్ ప్యానెల్ నిర్వహణలో వినూత్న విధానంతో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుంది. 'యంత్రం ఎలక్ట్రానిక్స్' వైర్‌లెస్ మీటరింగ్ సొల్యూషన్‌తో గణనీయమైన ప్రభావాన్ని చూపడం ద్వారా మూడో స్థానాన్ని పొందింది. ఈ జట్లను లోపా మిశ్రా జానా (ఐఐటీ హైదరాబాద్‌లో టీఐహెచ్ఏఎన్ సీఈవో), మల్లికార్జున్ రెడ్డి (వీపీ - ఎల్ఓటీ ఆఫ్ బ్లేజ్ ఆటోమేషన్), ఎంజీపీఎల్ నారాయణ (టీసీఎస్లో మాజీ చీఫ్ సైంటిస్ట్) సహా నిపుణుల బృందం ఎంపిక చేసింది. ఈ ఛాలెంజ్ చివర దశలో పాల్గొన్న వారు తక్కువ పవర్ లీఫ్ నోడ్ (ఎల్ఎఫ్ఎన్) హార్డ్‌వేర్, వై-సన్ బ్యాక్‌బోన్ నెట్‌వర్క్, సిలికాన్ ల్యాబ్స్, సిటీ ఎల్ఓటీ నుంచి సింప్లిసిటీ స్టూడియో వంటి సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి ప్రోటోటైప్‌లను చక్కగా తీర్చిదిద్దడానికి వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఫైనలిస్టులు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ (పీఓసీ) నిర్మించారు. ప్రాజెక్ట్ బృందం మద్దతుతో ఐఐఐటీ-హెచ్ స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్‌లో పరీక్షించారు. వారి సిస్టమ్‌లు లైవ్ క్యాంపస్-వైడ్ వై-సన్ బ్యాక్‌బోన్ నెట్‌వర్క్‌లో విలీనం చేయబడ్డాయి. ఈ సందర్భంగా సిలికాన్ ల్యాబ్స్ ప్రతినిధి శ్రీనివాస దుక్కిపాటి మాట్లాడుతూ ఈ పోటీ వై-సన్ టెక్నాలజీ సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. మరింతగా కనెక్ట్ చేయబడిన నగరాలను ఎనేబుల్ చేసిందన్నారు. ప్రపంచంలో ఉన్న సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న విధానాలు ఉన్నాయన్నారు. ఈ పరిష్కారాలు పట్టణ జీవితంపై శాశ్వత ప్రభావాన్ని చూపగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐఐఐటీ హైదరాబాద్ స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్ చీఫ్ టెక్నాలజీ ఆర్కిటెక్ట్ అనురాధ వట్టెం మాట్లాడుతూ ఈ ఛాలెంజ్ సృజనాత్మకంగా ఆలోచించేలా ప్రేరేపించడమే కాకుండా ఆలోచనలకు జీవం పోసే సాధనాలు, వనరులను అందించిందన్నారు. ప్రోటోటైప్‌లు అకాడెమియా, పరిశ్రమల మధ్య సహకారం అర్థవంతమైన మార్పును ఎలా నడిపిస్తుందో చెప్పడానికి నిదర్శనమన్నారు. 'టీమ్ డీబీఆర్ ఇన్నోవేటివ్' విజయవాడకు చెందిన ప్రతినిధి మాట్లాడుతూ మా ఆలోచనను ఆచరణీయమైన నమూనాగా మార్చడంలో ఇది చాలా కీలకమైనదన్నారు. ఆలోచనను నిజం చేయడంలో ఇది ఒక ప్రధాన మైలురాయి అన్నారు.'టీమ్ హోరస్' ప్రతినిధి మాట్లాడుతూ సోలార్ తయారీ పరిశ్రమలో వనరుల నిర్వహణను విస్తృతంగా మెరుగుపరచగల పరిష్కారాన్ని అభివృద్ధి చేయడానికి ఈ ప్లాట్‌ఫారమ్ ఒక అవకాశాన్ని ఇచ్చిందన్నారు.

# పేదల పొట్ట కొట్ట వద్దు

**చిరు వ్యాపారులకు ప్రత్నమ్నాయం కల్పించాలి**

**స్ట్రీట్ వెండర్స్‌కు అండగా నిలిచిన ఉద్యమ నేత కుంట్లూర్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గత 40 సంవత్సరాలుగా వనస్థలిపురం రైతు బజార్ ముందు పండ్లు, పూలు అమ్ముకుంటు జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులను అక్కడి నుంచి తొలగించడం హేయమైన చర్య అని ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకులు కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బజార్ వద్ద చిరు వ్యాపారుల దుకాణ సముదాయాల తొలగింపు విషయాన్ని తెలుసుకున్న వెంకటేశ్‌గౌడ్ గురువారం రైతు బాజర్ వద్ద రోడ్డుపై బైఠాయించిన బాధితులను కలిసి సంఘీబావం ప్రకటించారు. పేదల ప్రభుత్వం అంటు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణల పేరుతో చిరు వ్యాపారుల పై జులుం చేయడం హేయమైన చర్య అన్నారు. వనస్థలిపురం తో సహా అన్ని ప్రాంతాల్లో పెద్ద వ్యాపార సముదాయాల ముందు ఆక్రమణలు ఉన్నాయని, అలాంటివి చూడలేని జిహెచ్ఎమ్‌సికి కేవలం తోపుడు బండ్లపై చిరు వ్యాపారం చేసుకునే వారే కనపడడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే బాధితులకు ప్రత్యమ్నాయం చూపంచి వారి జీవితాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా కుంట్లూర్ వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## రోడ్లమీద పార్కింగ్ చేసిన వాహనాలమీద చాలన్లు విధించిన గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ధరవాత్ బాలాజీ



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫుట్‌పాత్‌ల ఆక్రమణ,రోడ్లమీద పార్కింగ్‌లపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ధరవాత్ బాలాజీ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఎస్.ఐ. కె. రామారావు ఆధ్వర్యంలో గురువారం గోషామహల్ అలాస్కా చౌరస్తా ప్రక్కనగల ఆటో ఫైనాన్స్ రోడ్డులో అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేసి, వాహనాదారులకు ఇబ్బంది కలిగిస్తున్న ద్విచక్ర వాహనాలమీద ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ధరవాత్ బాలాజీ ఛాలన్లు విధించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ధరవాత్ బాలాజీ మాట్లాడుతూ గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను సృష్టించేవారిమీద కొరఢాను ఝులిపిస్తున్నట్లు, రోడ్లమీద ఏక్కడపడితే అక్కడ ద్విచక్రవాహనాలు,భారీ వాహనాలను పార్కింగ్ చేయడంవల్లనే,ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని,ఈ సమస్యలకు అడ్డుకట్ట వేసేందుకు తమ పోలీసులు పూర్తి దృష్టిని కేంద్రీకరించి, ఆలాంటి వారిమీద కేసులు బనాయించి, ఛాలన్లు విధిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ డి. బాలాజీ తెలిపారు. ఫుట్‌పాత్ రోడ్లను ఆక్రమించుకోవడంవల్ల,అత్యవసరంగా పనులమీద వెళ్ళే వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని,అందరు మానవతాధృక్పథంతో స్పందించి, ఇలాంటి పద్ధతులకు స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు,ఏ.ఎస్.ఐ.లు,పోలీస్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ ఈ అక్టోబర్‌లో రిఫ్రిజిరేటర్లు, గీజర్లు రూమ్ హీటర్లను ప్రారంభించేందుకు గృహోపకరణాల పోర్ట్‌ఫోలియో ప్రారంభం

CELLECOR

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వినియోగదారు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో అగ్రగామిగా పేరుగాంచిన సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్, గృహోపకరణాల మార్కెట్లో సరికొత్త జోడింపులను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. వినూత్నమైన మరియు నమ్మదగిన ఉత్పత్తుల ద్వారా దైనందిన జీవితాన్ని మెరుగుపరచాలనే దాని లక్ష్యంతో, సెలెకర్ ఈ అక్టోబర్లో రిఫ్రిజిరేటర్లు, గీజర్లు మరియు రూమ్ హీటర్ల యొక్క కొత్త శ్రేణిని విడుదల చేస్తోంది, గృహ అవసరాలను తీర్చే ఆధునిక మరియు సమర్థవంతమైన పరిష్కారాలతో దాని పోర్ట్ఫోలియోను విస్తరించింది.సెల్లెకోర్ 180, 185 మరియు 205 సామర్థ్యాలలో అందుబాటులో ఉన్న కొత్త రిఫ్రిజిరేటర్లను విడుదల చేస్తోంది. ఈ రిఫ్రిజిరేటర్లు గృహ అవసరాలను తీరుస్తాయి, శక్తి సామర్థ్యం మరియు మన్నికను కలపడం. శక్తి-సమర్థవంతమైన కంప్రెసర్ మరియు కఠినమైన గాజు అరలతో, ఈ రిఫ్రిజిరేటర్లు విశ్వసనీయ పనితీరును మరియు పుష్కలమైన నిల్వను అందిస్తాయి, తగ్గిన విద్యుత్ బిల్లులు మరియు శాశ్వత మన్నికను నిర్ధారిస్తాయి. రిఫ్రిజిరేటర్లు వోల్టేజ్ హెచ్చుతగ్గులను నిర్వహించడానికి స్టెబిలైజర్-రహిత ఆపరేషన్ను కలిగి ఉంటాయి, అవి సక్రమంగా లేని విద్యుత్ సరఫరా ఉన్న ప్రాంతాలకు అనువైనవిగా ఉంటాయి. అదనంగా, యాంటీ బాక్టీరియల్ రబ్బరు పట్టీ హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది, ఆహారం ఎక్కువ కాలం తాజాగా ఉండేలా చూస్తుందనీ తెలిపారు.

## ఉద్యోగుల అంతర్ రాష్ట్ర బదిలీలను త్వరగా చేపట్టేందుకు చొరవ తీసుకోవాలంటూ ముజీబ్‌హుస్సేనీకి వినతిపత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉద్యోగుల అంతర్‌రాష్ట్ర బదిలీలు త్వరగా చేపట్టేలా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను కోరాలంటూ బుధవారం టి.ఎన్.జి.ఓస యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్)కి ఉద్యోగులుకల్సి వినతిపత్రం అందజేశారు. నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ముజీబ్‌హుస్సేనీనికల్సి విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల ఉద్యోగుల అంతర్ రాష్ట్ర బదిలీలకు అంగీకరించాయని,తెలంగాణ ఉద్యోగులు తెలంగాణకు వస్తారని,ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు వారి రాష్ట్రానికి వెళ్ళుతారని,ఏవ్వరుకూడా ఆందోళన చెందకూడదని ఆయన చెప్పారు.

## మల్లేపల్లి ప్రభుత్వ ఐటిఐలో 5వ విడత వాక్ ఇన్ అడ్మిషన్స్ అండ్ అప్లికేషన్‌లకు ఆహ్వానం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లోగల ఆధునాతన సాంకేతిక సెంటరీలనందు 5వ విడత వాక్ ఇన్ ఆడ్మిషన్స్‌లకు ఈనెల 25వ తేదినుంచి 28వ తేదివరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ,తమ కళాశాలలో ప్రవేశంకు అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పుష్పాల జ్యోతిరాణి తెలిపారు. బుధవారం దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆమె తన కార్యాలయంలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఉపాధి,శిక్షణ శాఖ డైరెక్టర్ హిమలిజాద్ ఉత్తర్వుల మేరకు,ప్రాంతీయ ఉప సంచాలకులు కె. రాజ, సహాయ సంచాలకులు డి.శ్రీధర్‌ల పర్యవేక్షణ అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. తమ కళాశాలలో నూతనంగా నాలుగు కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు ఎం.బి. కృష్ణా యాదవ్,శ్రీనివాస్, స్వప్నతోపాటు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సేవ : సమాజసేవకురాలు నర్మదారెడ్డి బృందం ఆధ్వర్యంలో తమ స్వచ్ఛంధసంస్థ ద్వారా పలువురు విద్యార్థులకు నెలకు సరిపడా నిత్యావరసర సరుకులు అందించారు. **-ముషీరాబాద్ , మేజర్‌న్యూస్**

# ప్రభుత్వ భూముల రక్షణకు టాస్క్ ఫోర్స్ టీం



చండూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ భూముల రక్షణకు టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేస్తామని, చండూరు మున్సిపాలిటీ లో ప్రభుత్వ భూముల్ని ఇంచు ఆక్రమించినా కఠిన చర్యలు తప్పవని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన చండూరు మున్సిపల్ కేంద్రంలోని రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీలో కలియ తిరుగుతూ వర్షపు నీటి నాలాల ను, మురుగునీటి నాలాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే నాలాలు ఆక్రమణకు గురవుతు న్నాయని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో.. చండూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ భూమి ఇంచు ఆక్రమించి నా కఠిన చర్యలు తప్పవని, ప్రభుత్వ భూములను కాపాడడానికి టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్మించే రోడ్డు వెడల్పు పనులను సైతం ఆయన పరిశీలించారు. ఖచ్చితంగా రోడ్డు సెంటర్ పాయింట్ నుండి అటు 50 ఫీట్లు ఇటు 50 ఫీట్లు వరకు రోడ్డు విస్తరణ నిర్మాణం చేపట్టాల్సిందేనని, ఇందులో ఎలాంటి రాజీలకు లేదన్నారు. వర్షపు నీరు మురుగు నీరు కలవకుండా వేరు వేరు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. చండూరు పట్టణంలో అటు చివర నుండి ఇటు చివరి వరకు రోడ్డు వెడల్పులో భాగంగా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువలను పరిశీలించారు... అటు వైపు నుండి ఇటు వైపుకు వర్షపు నీరు సాఫీగా వెళ్లడానికి అవసరమైతే అండర్ గ్రౌండ్ నాలాలు నిర్మించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. పనుల నాణ్యతలో తేడా ఉండొద్దని, పనుల జాప్యాన్ని కూడా సహించబోమని, ఇటు అధికారులకు అటు కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ సందర్భంగా చండూరు పట్టణ మండల నాయకులకు పనుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అంతే కాకుండా చండూరు మున్సిపల్ కేంద్రంలో రోడ్డు పక్కన బజ్జీలు వేసి జీవనం కొనసాగించే కుమారస్వామి బజ్జీల బండిని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారస్వామిని ఎటువంటి నూనెలు వాడుతున్నారు అంటూ ఆరాతీశారు. వారి వద్ద ఉన్న ఆయిల్ ప్యాకెట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కల్తీ నూనెలు వాడడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి నూనెలు వాడొద్దంటూ బజ్జీల బండి నిర్వాహకుడు కుమారస్వామికి హితవు పలికారు. రేపటినుండి నాణ్యమైన నూనెలతోనే పిండి పదార్థాలు చేయాలని సూచించారు. కాగా అప్పటి కప్పుడు 10,000 రూపాయలను ఆయన కుమారస్వామికి ఆర్థిక సహాయం చేశారు. అంతే కాదు నేటి నుండి నాణ్యమైన నూనెతో బజ్జీలు చేయాలని కుమారస్వామికి రాజగోపాల్ రెడ్డి సూచించారు. అలాగే పక్కనే ఉన్న బోయపల్లి రమేష్ కిరాణా షాపును సైతం ఆయన తనిఖీ చేశారు. సదరు కిరాణా షాపు లో ఉన్న వివిధ బ్రాండ్ల నూనె ప్యాకెట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, అవి ఎక్కడి నుండి తెస్తున్నారు అంటూ ఆరా తీశారు. కల్తీ నూనెల వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, కల్తీ నూనెలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని అంటూనే చండూరు మున్సిపాలిటీ లో ఇక నుండి ఎవరైనా సరే కల్తీ నూనెలు అమ్మితే వారు ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# సూక్ష్మ పోషకాలను కలిగిన మందులను మాత్రమే పిచికారి చేసుకోవాలి

## వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : సూక్ష్మ పోషకాలు కలిగిన మందులను మాత్రమే పత్తి పంటకు పిచికారి చేసుకోవాలి ఆని వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ రైతులను కోరారు. గురువారం మండలంలోని సింగారం గ్రామంలో పత్తి పంట పొలాలను సందర్శించినారు. పత్తి పంట పొలాలలో సూక్ష్మ పోషకాల లోపాలను గమనించి రైతులకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో దేప జాన్ రెడ్డి, సోమగోని సంతోష్, కారింగు సత్తయ్య, జినుకుంట్ల నరసింహ, కట్ట సుధీర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌కు ఫ్యాన్లను బహూకరించిన బాలుయాదవ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు బాలుయాదవ్ సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సులోచన, మాధవి రాజు, మల్లేష్, ప్రవీణ్, వీరేష్, ఐలేష్, మధుకర్, భరత్ పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

# కుంద సురేంద్ర వర్ధంతి సందర్భంగా ఉచిత బ్యాగుల పంపిణీ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా గురువారం సురేంద్రపురిలో కుంద సురేంద్ర వర్ధంతి సందర్భంగా ఎంపిక చేసిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ గురువారం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 600 మందికి ఉచిత కాలేజీ బ్యాగులు పంపిణీ చేయబడినది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో (ఐ.పీ.ఎస్) డీసీపీ రాజేష్ చంద్ర, సురేంద్రపురి యం.డి కుందా ప్రతిభ, కుందా ప్రతాప్ వీరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఏజెన్సీలను రద్దు చేయాలి

## దండేంపల్లి సత్తయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని సెప్టెంబర్ 28న కలెక్టరేట్ ముందు 30న హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు రాష్ట్ర కమిటీ మేరకు పట్టణంలో వివిధ రంగాల కాంట్రాక్ట్ కార్మికుల సర్వే నిర్వహించడం జరిగింది. ఎఫ్సిఐ కాంట్రాక్ట్ క్యాజువల్ కార్మికులకు ధర్నాల కరపత్రాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గత 20 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలలో అతి తక్కువ వేతనాలతో, తీవ్రమైన పని భారంతో చాకిరీ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగ భద్రత లభిస్తుందని కుటుంబాలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎన్నో ఆశలు ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయకపోవడం గత పాలకుల దగా తప్ప మరొకటి కాదని అన్నారు. ఇప్పటి కి అనేక ప్రభుత్వ డిపార్ట్మెంట్లో ప్రతినెల వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదని, పని ఒత్తిడి, ఆర్థిక భారం, అధికారుల వేధింపులు తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 1,40,000 మందిపైగా ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ,ఎన్ ఎమ్ ఆర్, డైలీ వేజ్ తదితర సిబ్బందిని దశలవారీగా పర్మినెంట్ చేయాలని, అప్పటిలోగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సమస్యలపై సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దశల వారి ఆందోళనలో భాగంగా సర్వేలు నిర్వహించడం జరిగిందని 28న జిల్లా కలెక్టరేట్ ముందు 30న హైదరాబాద్ రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా లలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పల్లె నగేష్, ఎఫ్‌సిఐ కాంట్రాక్ట్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాంద్ర శ్రీనివాస్, రాజు, వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి దివిస్ సంస్థ లక్ష్యం

## గొల్లెపల్లి గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో దివిస్ లేబరేట రీస్ లిమిటెడ్ సౌజన్యంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి దివిస్ సంస్థ సహకారంతో 19 లక్షల 67 వేల 540 రూపాయల నిధులతో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ అండాలు చేతులు మీదుగా శంకుస్థాపన చేసి అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతు పాఠశాలకు ప్రహరి గోడ లేక విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బందులు పడేవారని అంతే కాకుండా స్కూళ్లకు సెలవు సమయంలో ఎలాంటి సెక్యూరిటీ సౌకర్యం లేదని దివిస్ యజమాన్యానికి తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేసి ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించినందుకు దివిస్ సంస్థకు స్కూల్ యాజమాన్యం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని మాజీ సర్పంచ్ గూడూ రు శివశాంత్ రెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి వి బిక్షమయ్య జె యాదయ్య మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి దివిస్ ప్రతినిధి యస్ సాయి కృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు గ్రామసులు తదితరులు పాల్గొన్నారు.